మీ వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక

# ఖమ్మం
# భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 7 అక్టోబర్ 2024
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# కాలినడకన కుగ్రామానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని..

## గంద్రబంధం గిరిజన పల్లె సందర్శన.
## సీనియర్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ
## గ్రామస్థులతో భేటీ..సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



కొత్తగూడెం అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి: కొత్తగూడెం రెండు కిలోమీటర్ల మేర కాలినడకన..మరో రెండు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణించి గంద్రబంధం గ్రామాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేరుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంద్రబంధం గ్రామం మారుమూల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి భర్త తాటి రాధమ్మ భర్త సీనియర్ కార్యకర్త తాటి వెంకటేశ్వర్లు ఇటీవలే మృతి చెందారు. అతని సంస్మరణ సభ హాజరైన కూనంనేని కుటుంబ సభ్యులను ఓదార్చరు. అనంతరం గ్రామస్థులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గంద్రబంధం గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో తిరోగమిస్తోందని, గ్రామస్థుల గోడు పాటించుకోలేదని, గంద్రబంధం అని ఒక గ్రామం ఉందన్న విషయాన్ని విస్మరించి నిర్లక్ష్యం చేశారన్నారు. కిన్నెరసాని రెండు వాగులకు మధ్యలో గ్రామం ఉండటం వలన ప్రతియేటా గ్రామం ముంపుకు గురవుతోందని, ఈ గ్రామాన్ని చింతకుంటకు సమీపంలోపి తరలించేందుకు చర్యలు చేపట్టాడతామన్నారు. ముంపు సమస్యను అక్కడినుంచి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామం తరలింపు వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాన్నానరు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, కంటెం సత్యనారాయణ, దేవరగట్ల రాంబాబు, జోగా రాజబాబు, లక్ష్మి నారాయణ, రాంబాబు, గ్రామస్థులు వున్నారు.



# సింగరేణి బొగ్గు గని కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని అన్యాయం.





కొత్తగూడెం అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:సింగరేణి 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన రూ.4,701 కోట్ల నికర లాభాల నుంచి సంస్థ విస్తరణ పెట్టుబడులకు రూ.2.289 కోట్లు కేటాయించి మిగిలిన రూ.2,412 కోట్ల నుంచి 33 శాతం రూ.796 కోట్లను కార్మికులకు బోనస్ గా ప్రకటించిన విధానాన్ని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో గోదావరి ఖని చౌరస్తా నందు నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమానికి టి బి జి కె యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ,కొత్తగూడెం, ఇల్లందు ,మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ లు పాల్గొని ప్రసంగించారు...ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సింగరేణి సంస్థకు గణనీయమైన లాభాలు తెచ్చి పెట్టిన కార్మికులను కాంగ్రెస్ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు.. చేతిలో పాలన ఉంది కదా అని ఇష్టానుసారంగా చేస్తూ కార్మికులను నష్టపరచడం సరికాదని తెలిపారు..కార్మిక ఓట్లతో గెలిచిన కార్మిక సంఘాలు వారి వారి పైరవీల కోసం కాంగ్రెస్ పాలనకు వంతపడుతూ వంత పాడుతూ కార్మికులను మోసం చేశాయని వారు ఆరోపించారు.. దసరా పండుగను పురస్కరించుకొని ఇస్తున్న అరకొర లాభాల వాటా ను సహించబోమని మొత్తం నికర లాభాల్లో వాస్తవిక లాభాలను కార్మికులకు చెల్లించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ను వదిలి పెట్టేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం కు మద్దతుగా నిలిచే గెలిచిన కార్మిక సంఘాలకు కార్మిక క్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.. పెద్ద ఎత్తునజరిగిన ఈ కార్యక్రమానికి బి ఆర్ యస్ నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఏం ఎల్ ఏ లు కోరుకంటి చందర్,బాల్క సుమన్,నడిపెల్లి దివాకర్ రావు,దుర్గం చిన్నయ్య,పుట్ట మధుకర్, ఎమ్మెల్యే కోవా లక్ష్మి గారు,టి బి జి కె ఏస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పాల్గొని సింగరేణి కార్మిక వర్గానికి అండగా నిలుస్తామని తెలిపినట్లు వారు తెలిపారు..కొత్తగూడెం రీజియన్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, జాఫర్,మణుగూరు ఏరియా నుంచి నాగెల్లి పాల్గొన్నారు..

మీ వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక
నిజం నిప్పులాంటింది.. అబద్దం అద్దం లాంటిది
విలేకరులు కావలెను
ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సారధ్యంలో ఎన్నో సంచలనాత్మక కథనాలకు మారుపేరుగా నిలుస్తున్న మీ వార్త న్యూస్ డిజిటల్ దినపత్రికను ఆదరించాలని కోరుకుంటున్నాము.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
మీ వార్త దిన పత్రికలో పనిచేయుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీతి, నిజాయితీ నిబద్ధత పనిచేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
93474 59049, 76619 92781

# ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో 35,000రూపాయలు ఆర్థిక సహాయం.

## పేద కుటుంబం కు అండగా ముప్పనపల్లి సహాయ నిధి.

**కన్నాయిగూడెం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** కన్నాయిగూడెం మండలం గుర్రెవుల గ్రామానికి చెందిన వాసంపల్లి శివలీల 18సం" %o/శీ% వాసంపల్లి రమేష్ గత ఐదు రోజుల క్రితం కూతురు శివలిలాకు జ్వరం వస్తే హన్మకొండ లోని శ్రీ చక్ర హాస్పిటల్ లో అడ్మిట్ చేపించగా డాక్టర్స్ టెస్టులు చేసి లివర్ వాపు జాండిస్ ఉందని డాక్టర్స్ తెలియచేశారు. హన్మకొండ ప్రయివేట్ హాస్పిటల్ అంటే మినిమం 2,00,000రూపాయలు కావాలి.వాసంపల్లి రమేష్ కుటుంబం కూలీ చేస్తే గాని పూటగడవదు.దయమాయులైన దాతలు సహాయం చేసి నా కూతురు ప్రాణాలు కాపాడగలరని రమేష్ వేడుకోగా ముప్పనపల్లి సహాయ నిధి దాతల సహాయం తో ఈరోజు హన్మకొండ లోని హాస్పిటల్ కు వెళ్లి రమేష్ కూతురు శివలిలా ను పరామర్శించి 35,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు యం.డి ఫైజోద్దీన్ మరియు పాల్గొన్నారు.



# పనిలో పారదర్శకత లేకుంటే చర్యలే ఎమ్మెల్యే మట్టా.





**సత్తుపల్లి అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:**పనిలో పారదర్శకత,జవాబు దారీతనం వుండాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సూచించారు.పట్టణంలోని తన క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గ ఐకేపీ ఉద్యోగుల వర్క్ రివ్యూ నిర్వహించి ఆమె పలు సూచనలు చేశారు.లోపాలు సరి చేసుకొని మహిళా సంఘాలకు చేరువుగా ఉండాలన్నారు.లేకుంటే చర్యలు తప్పవన్నారు.డి.పి.ఎమ్. తో పాటు ఏ.పి.ఏమ్ లు,సి.సి.లు,కాంగ్రెస్ పార్టీ నేతలు,కాసర చంద్రశేఖర్ రెడ్డి,చందర్ రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**భద్రాచలం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** భద్రాచలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2008-10 బీఎస్సీ బి.జెడ్.సి,ఎస్.బి. సి గ్రూపుకు చెందన విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. 14 ఏళ్ల అనంతరం ఆనాటి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని గత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాల ప్రగతికి తమ వంతు సహకారంగా నిలవాలన్నారు. ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన సుదీర్ఘమైన చరిత్ర భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉందన్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కామేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ.. నాటి నుంచి నేటి వరకు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులను త్వరలో సమీకరించి పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుతామని తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎంతో ఘనమైన కీర్తి ఉందన్నారు. ఎంతోమందిని ఈ కళాశాల ఉన్నత శిఖరాల్లో నిలిపింది అన్నారు. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కెమిస్ట్రీ అధ్యాపకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతున్నప్పుడు అధ్యాపకుడికి అమితమైన ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ గా వ్యవహరించిన శ్రీకాంత్ మాట్లాడుతూ ఎంతోమంది ఆనాటి విద్యార్థిని విద్యార్థులు 14 ఏళ్ల తర్వాత కలవటం ఎంతో ఆనందాన్నిచ్చింది అన్నారు. 2008 - 10 బ్యాచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ మాట్లాడుతూ... ఒక దగ్గర చదువుకున్న స్నేహితులందరం జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా...ఈరోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలవటం మాకు ఎంతో గర్వంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకరించిన కాలేజీ ప్రిన్సిపాల్, కాలేజీ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులను దృశ్యాలతో ఘనంగా సన్మానించారు. పిల్లల ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## చిన్నారుల ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే.




**సత్తుపల్లి అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి :**సత్తుపల్లి పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా డీప్ దుంబ్ చిల్డ్రన్ మెడికల్ క్యాంపు ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న లయన్స్ క్లబ్ సత్తుపల్లి వారికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. మరెన్నో మంచి కార్యక్రమాలు చెయ్యాలన్నారు.కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీఎస్ఎస్ ఎల్లంపేట1989-90 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.




### రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలు విరాళం ఇచ్చి తాము చదువుకున్న పాఠశాలకు కృతజ్ఞతలు తెలుపుకున్న పూర్వ విద్యార్థులు.

**కొత్తగూడెం అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:**మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల జడ్పీఎస్ఎస్ 1989 -90 ఎల్లంపేట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 34 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. తిరిగి మళ్లీ పుట్టినట్లుగా అయిందని పూర్వ విద్యార్థుల సంతోషానికి అవధులు లేవు.ఈ సందర్భంగా అలనాటి గురువులు మేషక్ , సట్టు.సోమయ్య, ఎల్లంపేట హెడ్మాస్టర్ భాస్కరరావు మాట్లాడుతూ రక్తసంబంధం కంటే స్నేహ సంబంధం గొప్పదని, మనం ఎంత ఎదిగిన మన పాఠశాలను మరవకుండా, మీ బ్యాచ్ విద్యార్థులు ఎదుగుతున్నారని. కొనియాడారు. ఈ సందర్భంగా ఇటీవల భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన పాఠశాల సామాగ్రి తిరిగి పునర్ నిర్మించడంలో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొండం సత్యనారాయణ, ఒక లక్ష రూపాయలు, కొండ0.రమేష్ బాబు 20 వేలు, బోడ వీరన్న పదివేలు, అజ్మీర భాషా పదివేలు, ఈర్ల వెంకటేశ్వరరావు 10 వేలు, విషంపల్లి నుండి బ్యాచ్ గా 10 వేలు, గండి శ్రీనివాస్ ,5 వేలు, మొత్తం బ్యాచ్ గా రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలు, పాఠశాలకు అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయం ఆనందించ దగ్గ విషయమని వారి గురువులు వారిని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వి. రవీందర్, ఎల్ రమేష్ ,వి. రాము, వి రామచంద్రు,కే గోపాల్ , ఎ.దశరథ, బి, మల్సూర్, ఎం బాలాజీ ఎన్ .ముత్తయ్య, అర్జున్ సింగ్, హేమలత ,అలివేలు, రాధా జయమ్మ, పద్మ, పి నరసయ్య ఎం రమేష్, బి వెంకన్న, పి.రాములు, టి శ్రీలక్ష్మి, జి జోత్స్న, ఎస్ లక్ష్మి ,జి జ్యోతి ఎం సులోచన, బి అరుణ, ఎం కళావతి, ఎస్కే యాకుబ్, ఏ శ్రీనివాస్ ,ఏ అమర్ సింగ్, వి వెంకన్న , యన్ వెంకన్న, వెంకటాచారి ,ఎస్ రమేష్ , వెంకట నర్సు,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి యువకుడు మృతి.



**సత్తుపల్లి అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:**మనస్తాపం చెంది యువకుడు పురుగుమందు తాగి మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రేగళ్ళపాడు గ్రామానికి చెందిన షేక్ షాషా 25 సం" ట్రాక్టర్ డ్రైవర్ గా స్థానికంగా కిరాణా షాపు నడుపుతూ జీవిస్తున్నారు.ఈ క్రమంలో గత రెండు రోజుల క్రితం అనుకోకుండా జరిగిన అక్రమ సంబంధం లో మధ్యవర్తిగా వ్యవహరించిన విషయం బయటకు రావడంతో తీవ్ర మనస్తాపం చెంది శనివారం అర్ధరాత్రి పురుగుమందు సేవించాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. మృతుడు షేక్ షాషా కి భార్య, కుమార్తె తో పాటు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్న తల్లి, ఇటీవల ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమై మంచం లో చికిత్స పొందుతున్న తండ్రి ఉండటంతో ఇంటికి పెద్ద దిక్కుగా వ్యవహరిస్తున్న షాషా మృతి చెందడంతో కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో దిక్కు తోచని పరిస్థితి నెలకొంది. షాషా మృతి పై గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..

## మచ్చ మహాలక్ష్మడు దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే జారే.



భద్రాద్రి దమ్మపేట అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:అశ్వరావుపేట నియోజకవర్గం చిన్నగొల్లగూడెం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన మచ్చ మహాలక్ష్మడు దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మొద్దులగూడెం బొంతు అప్పారావు నాయుడుపేట గ్రామంలో పర్వతనేని వెంకమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించిన నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అశ్వారావుపేట నియోజకవర్గ సభ్యులు జారే ఆదినారాయణ.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించి వెంటనే నీటి సరఫరా చేయాలి.



### పండగ రోజులలో ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు మండల కార్యదర్శి కొడిశాల రాములు.

**మణుగూరు అక్టోబర్ 06 మీ వార్తా ప్రతినిధి:** దసరా పండుగ రోజులలో మిషన్ భగీరథ వాటర్ రాకపోవడం వలన మణుగూరు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించి వాటర్ సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం లంక మల్లారం పంచాయతీలో సిపిఎం శాఖ మహాసభ సందర్భంగా సీనియర్ నాయకులు బొంతు రాజు జండా ఆవిష్కరించారు అనంతరం ములకలఉత్తమ్ అధ్యక్షతన జరిగిన మహాసభలో కొడిశాల రాములు మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులు గత నాలుగు నెలలుగా జీతాలు లేక సమ్మె చేస్తున్నారని అన్నారు సమ్మె కారణంగా మిషన్ భగీరథ వాటర్ సరఫరా నిలిపివేశారని అన్నారు తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించి నీరు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పండగ సెలవుల్లో పిల్లలు బంధువులు తో ఉంటున్న కుటుంబాలకు తీవ్ర అసౌకర్యాలు కలుగుతున్నాయని అన్నారు లంక మల్లారం గ్రామంలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు చనిపోతే మోసుకెళ్ళేందుకు రహదారులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు సరైన డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు విష కీటకాలకు నిలయాలుగా మారాయన్నారు వెంటనే శుభ్రం చేయాలని గ్రామ పంచాయతీ అధికారులు కోరారు సంవత్సర కాలంగా వీధిలైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాత్రి అయితే బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి లెనిన్ బాబు సత్రపల్లి సాంబశివరావు మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగేశ్వరరావు ములకల ఉత్తమ్ బొల్లం రాజు ఉప్పలయ్య గుర్రం నరసయ్య రమాదేవి జయమ్మ లత బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే అజెండాగా సీపీఎం పోరాటం.




**సత్తుపల్లి అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:**వేంసూరు నేడు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలే అజెండాగా ఎంచుకొని సీపీఎం శ్రేణులు పని చేయాలని సీపీఎం వేంసూరు మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు అన్నారు.మండల పరిధిలోని పల్లెవాడ గ్రామంలో జరిగిన గ్రామ శాఖ సీపీఎం మహాసభలో పాల్గొన్న అర్వపల్లి మాట్లాడుతూ రేషన్ కార్డులు,ఆసరా పింఛనులు,పక్కా ఇళ్లు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నా వారి గోడు పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. మహాసభలో కావూరి సుదర్శన్,రాజ్యం,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితము...క్షణ భంగురము

వచన "కవిత" సయ్యద్ అబ్దుల్ నజీర్



**కొత్తగూడెం అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:** విరబూసిన పువ్వు రాలుతూ నేర్పేను,
జీవితము కాదు శాశ్వతమని!
రాలుతున్న ఆకు నేర్పేను,
జీవితము కాదు శాశ్వతమని!
క్షణ భంగురము జీవితము జీవించు,
క్షణమైన మెరుపు వలే!
అవరోధాలు ఎదురైనా నది ప్రవహించును,
తన మార్గమున!
సంకల్పము బలమైన కష్టసాధ్యము కాదు
మార్గము!
ఎన్నో వేల మైళ్ల దూర ప్రయాణం
మొదలగును,
తొలి అడుగు తో!
ఎన్నెన్నో సత్కార్యములు మొదలవ్వాలి చిరు ప్రయత్నము లతో!
ప్రార్థించే పెదవుల కన్న, సేవ చేయు కరములు మిన్న!
ఫలాపేక్ష లేని సేవ, పదికాలాల పాటు నిలుచును లోకములో!
చిరు ఫలము అయినా పేదవాని ఆకలి తీర్చును!
ప్రతి ఫలము చాలును పేదవాని దీవెన!
చిరు చినుకు, చినుకు వరదయ్యి మారును వాగు గా!
చిరు, చిరు సత్కార్యాలే జీవన జ్యోతులు జీవితానికి!
క్షణ భంగుర మైన ఈ జీవితములో యే,
క్షణ మున ఏమి జరుగునో?
ప్రతి క్షణమున పుణ్య సంపదను సంపాదించవలెను.
రచన. సయ్యద్ అబ్దుల్ నజీర్
కొత్తగూడెం,
ఫోన్ నంబర్. 8897811024

# 9 న మాదిగల చలో ఖమ్మం ఏపూరి.



**సత్తుపల్లి,అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:** ఈ నెల 9 న మాదిగల చలో ఖమ్మం కు మాదిగ బిడ్డలు తరలి రావాలని ఏమ్.ఆర్.పి.ఎస్.నేత ఏపూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.సత్తుపల్లి పట్టణంలో గొల్లమందల ముత్తారావు అధ్యక్షతన జరిగిన ఏమ్.ఆర్.పి.ఎస్. ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్న ఏపూరి మాట్లాడుతూ ఆగస్టు 1 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ఆమోదించి నేడు గాలి కొదిలేసిందన్నారు.అంబేద్కర్ విగ్రహం నుండి కలక్టరేట్ వరకు ప్రదర్శన,ధర్నా వుంటుందని తెలిపారు.ఈ సమావేశంలో గోల్లమూడి శ్రీనివాసరావు, పరిగడుపు లక్ష్మణ్,తడికమళ్ళ దాసు,సింగపోగు రాంబాబు,గంధం రాఘవ,సాధు జానకిరామ్, నల్లంటి అశోక్, తడికమళ్ల ప్రసాద్,కొప్పుల రాఘవులు,ప్రసాద్,రామకృష్ణ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు..

# కారేపల్లి క్రాస్ రోడ్డులో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.



**కారేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గామాత దేవి శాఖంబరి మాతగా దర్శనం ఇచ్చారు. స్థానిక పూజారి నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఏపూరి లక్ష్మీనారాయణ, భారతి దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సీపీఎం కార్యదర్శిగా కావూరి ఎన్నిక.



**సత్తుపల్లి అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:** ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని పల్లెవాడ గ్రామ సీపీఎం పార్టీ శాఖా కార్యదర్శిగా గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నేత,మండల కమిటి సభ్యులు కావూరి సుదర్శన్ గ్రామ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం కావూరి మీడియాతో మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ప్రజలకు వివరిస్తామని,దేశ రక్షణ కోసం పోరాటాలకు ప్రజలను సిద్ధం చేస్తామన్నారు.కావూరి కు సీపీఎం,సీఐటీయూ జిల్లా నేతలు చలమాల విఠల్ రావు, మల్లూరు చంద్రశేఖర్, అర్వపల్లి జగన్మోహన్ రావు లు శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్సీ,యం.బి.బి.యస్ అడ్మిషన్లు రద్దు చేయాలి. ఏమ్.ఆర్.పి.ఎస్.



**సత్తుపల్లి,అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:** తెలంగాణ రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం,యం.బి.బి.యస్ అడ్మిషన్లు ప్రకటించడం మాదిగల భవిష్యత్తుకు భంగం కలిగించడమే అవుతుందని వెంటనే రద్దు చేసి,వర్గీకరణ అనంతరం ప్రకటించాలని జిల్లా ఏమ్.ఆర్.పి.ఎస్.నేత ఏపూరి వెంకటేశ్వరరావు సత్తుపల్లి లో ఏమార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గోల్లమూడి శ్రీనివాసరావు,పరిగడుపు లక్ష్మణ్,తడికమళ్ళ దాసు పాల్గొన్నారు.

# హ్యాండ్లూమ్ కోపరేటివ్ సొసైటీ ద్వారా సరఫరా చేసిన చీరలు 18 సంవత్సరములు దాటిన మహిళలకు అందే విధంగా ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**భద్రాచలం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ కోపరేటివ్ సొసైటీ ద్వారా సరఫరా చేసిన చీరలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి ఏజెన్సీ ఏరియాలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని 18 సంవత్సరములు దాటిన మహిళలకు తప్పనిసరిగా అందే విధంగా మండలాల వారీగా నియమించబడ్డ ప్రత్యేక అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని చీరలు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ మండలాల లోని మహిళా స్వయం శక్తి గ్రూప్ మహిళలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఐకెపి ఏపిఎంల సహకారంతో గిరిజన లబ్ధిదారులను గుర్తించి చీరల పంపిణీ సక్రమంగా జరగాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు 1,80,642 చీరలు, 18 సంవత్సరాలు దాటిన గిరిజన మహిళలకు 1,48,263 మంది లబ్ధిదారులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమానికి మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. డిఎం జిసిసి భద్రాచలం సమ్మయ్య, ఆళ్లపల్లి, గుండాల, కరకగూడెం, పినపాక మండలాలకు, ఐటీడీఏ ఏడి అగ్రికల్చర్ భాస్కరన్,అశ్వరావుపేట, అశ్వాపురం, మణుగూరు మండలాలకు, ఉదయ్ కుమార్ ఉద్యానవన అధికారి ఐటీడీఏ, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి మండలాలకు, ఐటీడీఏ జేడీఎం హరికృష్ణ జూలూరుపాడు, సుజాతనగర్ మండలాలకు, ఐటీడీఏ ఏసీఎంవో రమణయ్య దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాలకు, మధుకర్ డి ఈ పాల్వంచ, చంద్రుగొండ, లక్ష్మీదేవి పల్లి, ములకలపల్లి మండలాలకు, ఇల్లందు ఏ టి డి ఓ రాధమ్మ టేకులపల్లి, ఇల్లందు మండలాలకు, ఏటీడీవో దమ్మపేట చంద్రమోహన్ కొత్తగూడెం, దమ్మపేట, పాల్వంచ మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని అన్నారు. సంబంధిత మండలాల తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి ఏపిఎం ల ద్వారా ఆయా మండలాలలోని గ్రామాలలో చీరల పంపిణీ చేయాలని అన్నారు. , చుంచుపల్లి మండలాలకు, ఐటీడీఏ జేడీఎం హరికృష్ణ జూలూరుపాడు, సుజాతనగర్ మండలాలకు, ఐటీడీఏ ఏసీఎంవో రమణయ్య దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాలకు, మధుకర్ డి ఈ పాల్వంచ, చంద్రుగొండ, లక్ష్మీదేవి పల్లి, ములకలపల్లి మండలాలకు, ఇల్లందు ఏ టి డి ఓ రాధమ్మ టేకులపల్లి, ఇల్లందు మండలాలకు, ఏటీడీవో దమ్మపేట చంద్రమోహన్ కొత్తగూడెం, దమ్మపేట, పాల్వంచ మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని అన్నారు. సంబంధిత మండలాల తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి ఏపిఎం ల ద్వారా ఆయా మండలాలలోని గ్రామాలలో చీరల పంపిణీ చేయాలని అన్నారు.

# శాకంబరి అలంకారంలో అమ్మవారు.

శాకంబరీ దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు.



**కారేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం దుర్గాదేవి అమ్మవారు భక్తులకు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయం భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపంలో పలు రకాల కూరగాయలతో అమ్మవారిని భక్త మండలి సభ్యులు అందంగా అలంకరించారు. పూజారి నాగసాయి శర్మ ఆధ్వర్యంలో చౌడవరపు రమేష్ కవిత, ఆమంచి బిక్షపతి సునంద దంపతులు పీటల మీద కూర్చొని శాఖంబరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి సత్సంగం ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంకాలం పూజల అనంతరం నిర్వహిస్తున్న భజనతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. కారేపల్లి గ్రామానికి చెందిన చిన్నారి తనిష్క రాథోడ్ దుర్గాదేవి మండపంలో వేసిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది..

# అశోక్ నగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవం



ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

**భద్రాచలం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** నిన్న అనగా 05-10-24 రోజున భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దీపాలంకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, ఎండి నవాబ్, రత్నం రజినీకాంత్ గార్లని శాలువాతో సన్మానించిన అశోక్ నగర్ కాలనీ యూత్ కమిటీ ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, జమిర్ ఆలయ కమిటీ పితాని భాను, కల్లూరి భాను, సతీష్, దుర్గ, జావిద్, రాము, శ్రీరామ్, పవన్, పిటర్, సాయి, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మితమైన భరత పుత్రులు సినిమా ఆహాలో వచ్చింది.




**భద్రాచలం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర వెంకటరమణారావు గారు దర్శకత్వంలో నిర్మితమైన భరతపుత్రుల సినిమా ఆహా లో రిలీజ్ అయిన సందర్భంగా అందరూ చూసి ఆదరించగలరని మనవి.

# తప్పులతడకతో డీఎస్సీ సవరించి మరో లిస్టును ప్రకటించాలని డిమాండ్.



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ.

**కారేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** డ్యూయల్ పోస్టులో ఎంపిక కాబడి అభ్యర్థుల పేర్లను జీవో నెంబర్ 161 రూల్ 15 ప్రకారం తొలగించకపోవడం వలన మాకు తీరని అన్యాయం జరిగిందని వాటిని తొలగించకపోవడం వల్ల లిస్టులో పేరు రాలేదని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్ అన్నారు కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూవాస్తవానికి 30% డీఎడ్ నిబంధన వలన నష్టపోయిన బిఎడ్ అభ్యర్థుల పేర్లను చివరి కట్ ఆఫ్ మార్క్స్ ను నుండి లెక్కించి ఉండి ఉంటే మా పేర్లు లిస్టులో ఉండేవన్నారు వాస్తవానికి 70:30 నిష్పత్తిలో డ్యూయల్ పోస్టు ల్లో ఎంపిక కాబడిన వారిని తొలగించి ఉంటే మీ పేర్లు అప్పటికే లిస్టులో ఉండేవని చెప్పారు.ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా గిరిజన అభ్యర్థుల లిస్టు తయారీలో తప్పిదం జరిగిందని, జరిగిన తప్పిదాన్ని గుర్తించేలా అధికారుల ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా సైట్ లో ఉంచిన 215 మంది అభ్యర్థులతో ప్రకటించిన లిస్టు తప్పులతడకతో ఉందని చెప్పుకొచ్చారు.ఆ లిస్టులో 70 శాతం టీచర్ ఉద్యోగ%శీ% చేస్తున్న వారి పేర్లే ఉన్నాయని తెలిపారు.వాస్తవానికి టీచర్ ఉద్యోగ%శీ% రాని పేర్లు ప్రకటించాల్సింది పోయి నామమాత్రంగా లిస్టు ప్రకటించి చేతులు దులిపేసుకున్నట్లు ఉందని వాపోయారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డిఈఓ నిజంగా నష్టపోయిన లీస్టును శాస్త్రీయబద్ధంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం భాస్కర్ చీమల శీను సీతారాములు సీతారాములు తాటి రామారావు ముక్తి శ్రీను కుంజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

# కోంగల వాటర్ ఫాల్స్ లో గల్లంతైన యువకుడు.





**వెంకటాపురం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధి లోని కొంగాల వాటర్ ఫాల్స్ లో వ్యక్తి గల్లంతైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కొంగాల వాటర్ ఫాల్స్ ను సందర్శించేందుకు అనుమతి లేనప్పటికీ కొందరు వ్యక్తులు పర్యా టకుల దగ్గర డబ్బులు తీసుకుని రహస్యంగా పంపిస్తున్నారు. ఈ తరహాలో అక్కడికి వెళ్లిన అభినవ్ 17 సం" ఘట్కేసరి అనురాగ్ యూనివర్సిటీ లో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఆ వ్యక్తి కొంగల వాటర్ ఫాల్స్ లో స్నానం చేస్తూ గల్లంతు అయ్యాడు. ఇది తెలుసుకున్న స్థానిక వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ గాలింపు చర్యలు చేపట్టారు. చేపట్టి వివరాలు సేకరించి వారి బంధువులకు సమాచారం ఇచ్చారు.

# రైతు భరోసా అందకుండానే ముగిసిన సీజన్



**నిజామాబాద్ :** రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం చేయిచ్చింది. వానాకాలం వ్యవసాయ సీజన్ ముగిసిపోయింది. అంటే సాగు భూముల్లో పంటల సాగు ముగిసింది. కానీ, ప్రభుత్వం నుంచి రైతులకు అందాల్సిన పంటల పెట్టుబడి సాయం రైతు భరోసా అందనేలేదు. అసలు జిల్లాల వ్యవసాయ శాఖకు ప్రభుత్వం నుంచి రైతు భరోసా విషయంలో ఎలాంటి ఆదేశాలు అందలేదు. తెలంగాణ కొత్త రాష్ట్రంలో 2014 లో తొలిసారి అధికారంలోకి వచ్చిన నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు సీజన్ల ( ఖరీఫ్, రబీ)కు రూ.10వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని రైతు బంధు పేరును అందించింది. నిరాటంకంగా కొనసాగింది. 2023 చివరన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టి 10 నెలలు గడిచిపోయినా.. ఇంతవరకూ నయా పైస రైతులకు పెట్టుబడి సాయంగా అందించలేదు. రైతుబంధు పేరును రైతు భరోసాగా మార్చి, రూ.5వేల స్థానే ఎకరాకు రూ.7500 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ.15000 అందిస్తామని ఎన్నికల హామీల్లో పేర్కొంది. రైతు రుణ మాఫీకే నిధులన్నీ హరించుకుపోవడం తో రైతు భరోసా డబ్బులు వేయేలేదేమోన్న అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. రైతు రుణ మాఫీలో తలమున కలైన బ్యాంకర్లు, చివరకు పంట రుణాలనూ సకాలంలో ఇవ్వలేక పోయారు. పంట రుణాలు అందక, ప్రభుత్వం నుంచి పంటల పెట్టుబడి కోసం అందాల్సిన రైతు భరోసా సాయం అందక చివరకు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద రైతులు అప్పులు చేసి పంటలు సాగుచేసుకున్నారని రైతు సంఘం నాయకులు చెబుతున్నారు.రైతు భరోసాకు సంబంధించి ప్రభుత్వం నుంచి తమకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కనీసం రైతు భరోసాకు సంబంధించిన సమాచారం కూడా లేదంటున్నారు. ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ పంటల సర్వే లో నిమగ్నమై ఉంది. పంటల సాగు వివరాలతో డిజిటల్ సర్వే పనులు నడుస్తున్నాయి. ఈ వివరాలన్నీ సేకరించాక ప్రభుత్వానికి నివేదిస్తామని పేర్కొంటున్నారు. రైతు భరోసాకు ఎలాంటి రైతులు అర్హులు అన్న అంశాన్ని తేల్చేందుకు ప్రభుత్వం మంత్రుల ఉప సంఘాన్ని కూడా నియమించింది. ఈ కమిటీ నియామకైన రెండు వారాలకే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని, ఆ నివేదిక అందాక అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇది జరిగి రెండు నెలల గడువు ముగిసినా.. ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. ఈ లోగా వ్యవసాయ సీజన్ ముగిసింది పోయింది. జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్లో 10.50 లక్షల పైచిలుకు ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఇందులో 5.40 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైతే, 5.10 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత ప్రభుత్వ హయాంలోని గణాంకాల మేరకు 5.42 లక్షల పైచిలుకు రైతులకు పంటల పెట్టుబడి సాయం అందేది. అప్పటి లెక్కల ప్రకారం జిల్లాలో రెండు సీజన్లకు కలిపి రమారమి రూ.1250 కోట్లు రైతు బంధు కింద అందేది. ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు సీజన్లకు కలిపి ఎకరాకు రూ.10వేలు అందిస్తే అంత మొత్తం ఖర్చయ్యేది. ప్రస్తుతం ప్రభుత్వం ఎకరాకు రూ.7500 చొప్పున అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండు సీజన్లకు ఎకరాకు రూ.15000 ఖర్చు చేయాల్సి వచ్చేది. అంటే, రూ.1875 కోట్లు రైతు భరోసా సాయం అందాల్సి ఉండింది. కానీ, సీజన్ ముగిసిపోయినా ఎలాంటి సాయం అందకపోవడంతో ఆ మేర జిల్లా రైతాంగం నష్టపోయినట్టేనని అభిప్రాయపడుతున్నారు.

# మైలేజ్... డ్యామేజ్...



**వరంగల్ :** ప్రస్తుతం తెలంగాణ రాజకీయం అంతా కొండా సురేఖ చుట్టూ తిరుగుతోంది. ఇటు కాంగ్రెస్.. అటు సినిమా ఇండస్ట్రీ నుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నా.. బీఆర్ఎస్ మాత్రం వ్యూహాత్మకంగా మౌనంగా ఉంది. దీంతో బీఆర్ఎస్కు పొలిటికల్ మైలేజ్.. కాంగ్రెస్కు డ్యామేజ్ అనే చర్చ జరుగుతోంది.కొండా సురేఖ.. ఒకప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫైర్ బ్రాండ్ లీడర్. కొండా ఫ్యామిలీ అంటే అదో రకమైన ఫీలింగ్ జిల్లా ప్రజలకు ఉండేది. కొండా దంపతులు కాంగ్రెస్ను వీడి బీఆర్ఎస్లోకి వెళ్లినప్పుడు చాలామంది వ్యతిరేకించారు. అనేక రాజకీయ పరిణామాల మధ్యలో కొండా ఫ్యామిలీ మళ్లీ హస్తం గూటికి చేరింది. అందరూ అనుకున్నట్టే సురేఖ విజయం సాధించి.. మంత్రి కూడా అయ్యారు.ఇక్కడిదాకా అంతా బాగానే ఉన్నా.. అసలు సమస్య ఈ మధ్యే మొదలైంది. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మాజీమంత్రి బస్వరాజు సారయ్య కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఆయన ఇదే నియోజకవర్గం నుంచి గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రిగా పనిచేశారు. ఆయనకూ ఓ వర్గం సపోర్ట్ బాగా ఉంది. ఈ ఇద్దరు నేతలు ఒకే పార్టీలో ఉండటంతో చాలా రోజులుగా కోల్డ్ వార్ జరుగుతోంది.ఈ వార్ జరుగుతుండగానే.. కొండా ఫ్యామిలీ ప్రధాన అనుచరుడు ఒకరు వార్తల్లోకి ఎక్కారు. ఆయన పోరు పడలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలే ప్రభుత్వ పెద్దల వద్ద మొరపెట్టుకున్నారు. దీంతో సర్కారు ఇంటలిజెన్స్ అధికారుల నుంచి నివేదిక తెప్పించుకొని.. అతనికి ఉన్న సెక్యూరిటీని తొలగించింది. త్వరలోనే అతనిపై చర్యలుంటాయనే ప్రచారం జరుగుతోంది.సరిగ్గా ఈ సమయంలో.. కొండా సురేఖ కొత్త వివాదంలో చిక్కుకున్నారు. ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలియదు కానీ.. సినిమా ఇండస్ట్రీని టచ్ చేశారు. అది కూడా మామూలుగా కాదు. ఏకంగా సినిమా ఇండస్ట్రీ అంతా ఏకమయ్యేలా మంత్రి కామెంట్స్ ఉన్నాయి. దీంతో కొండా సురేఖ టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారారు. పార్టీ తేరుకొని వివరణ ఇప్పించే ప్రయత్నం చేసినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.అక్కినేని నాగార్జున కోర్టు మెట్లెక్కి.. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఇష్యూ అత్యంత సున్నితమైంది కావడంతో.. కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా కొండా సురేఖను సపోర్ట్ చేసేవారు లేకుండా పోయారు. ఏం మాట్లాడితే.. మన మెడకు ఏం చుట్టుకుంటుందోనని కాంగ్రెస్ పార్టీ నేతలే మాట్లాడుకుంటున్నట్టు తెలిసింది. అందుకే సైలెంట్గా ఉండటం బెటర్ అనే అభిప్రాయంలో ఉన్నట్టు.. వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ఒకరు చెప్పారు.కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. కానీ.. ఆ విషయం పక్కకుపోయి.. సమంత- నాగచైతన్య విడాకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. దీంతో సినీ ప్రముఖులు అంతా ముక్తకంఠంతో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కానీ.. కేటీఆర్పై ఈ స్థాయిలో ఆరోపణలు చేసినా.. బీఆర్ఎస్ మాత్రం వ్యూహాత్మకంగా మౌనంగా ఉంది. గులాబీ నేతలు ఎక్కడా ఈ ఇష్యూ గురించి మాట్లాడటం లేదు.బీఆర్ఎస్ మౌనం కారణంగా.. ఇప్పుడు వివాదం అంతా సినిమా ఇండస్ట్రీ, కాంగ్రెస్ పార్టీ మధ్య నడుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా విషయంలో అనేక ప్రశ్నలను ఎదుర్కొంటుంది. నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ను కూల్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై కాస్త వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అప్పుడు ఓ నిర్మాత ఇంట్లో కొందరు సినీ ప్రముఖులు భేటీ అయ్యి.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై చర్చించినట్టు వార్తలు వచ్చాయి.ఆ ఇష్యూ పూర్తిగా సమసిపోక ముందే.. తాజాగా కొండా సురేఖ కామెంట్స్ అగ్గిలో ఆజ్యం పోసినట్టు అయ్యాయి. కూల్చివేత సమయంలో స్పందించని వారు కూడా ఇప్పుడు స్పందించి.. కొండా సురేఖ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. అయితే.. ఈ వ్యవహారంలో మౌనంగా ఉండటమే తమకు మంచిదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పుడు ఏది మాట్లాడినా రాజకీయంగా నష్టం జరగవచ్చని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు. మొత్తానికి కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్గా ఉన్న పొలిటికల్ ఫైట్ ఇప్పుడు సైడ్ టర్న్ తీసుకుంది. దీంతో బీఆర్ఎస్ రిలాక్స్ అవుతోంది. అటు గులాబీ పార్టీ కూడా నేతలకు గట్టి సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎవరు ఎంత రెచ్చగొట్టినా ఈ వ్యవహారంలో తలదూర్చవద్దని కీలక నేతలు వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. ఏం మాట్లాడినా.. చర్యలు తప్పవని హెచ్చరించినట్టు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# మూసీ మద్దతుగా నల్గొండ రైతులు



**నల్గొండ :** మూసీ ప్రక్షాళన అంశం ఇప్పటికే రాజకీయ మంటలు రేపుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల సవాళ్లు, ప్రతిసవాళ్లకు వేదికగా నిలుస్తోంది. మూసీ రివర్ బెడ్ లోని ఆక్రమణలను తొలగించడం, మూసీ మురుగు నీటి శుద్ధీకరణ, సుందరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50లక్షల కోట్ల ప్రాజెక్టుకు డిజైన్ చేసింది. మూసీ నదిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతులు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో ఉన్నారు. మూసీ ప్రక్షాళన విషయంలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని.. జిల్లా రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. కాలుష్య కూపంగా మారిన మూసీ నదిని ప్రక్షాళనకు జరిగిన ప్రయత్నాలు చాలా తక్కువ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకింత ప్రయత్నించినా అది నివేదికలు, అంచనాల దశ దాటలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లా ప్రజల జనజీవనంతో పెనవేసుకున్న మూసీ నది నీరు.. ఇపుడు విషతుల్యంగా మారింది. ఏళ్లుగా మూసీ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల సంఖ్య తక్కువేం కాదు.నకిరేకల్ నియోజకవర్గం సోలిపేట గ్రామం వద్ద మూసీ నదిపై మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టును 1960ల్లోనే నిర్మించారు. గతంలో ఈ నది నీరు సాగు, తాగు, పాడి, మత్స్య రంగాలకు ఉపయోగపడేది. హైదరాబాద్ దాటి వచ్చాక ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మూసీపై 24 కత్వాలు నిర్మించారు. వీటి ద్వారా సాగు నీరు అందేది. ఇదే మూసీ నీటిపై ఆధారపడిన ఆసిఫ్ నహర్ వంటి చిన్న తరహా ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వలూ ఉన్నాయి. కానీ.. కాలుష్య నీటితో పండించిన పంటలను మార్కెట్లో అమ్ముకో లేని దుస్థితి నెలకొంది.అంతర్జాతీయ నగరంగా పేరున్న హైదరాబాద్లో మూసీ దుర్గంధాన్ని వెదజల్లుతోంది. మానవ వ్యర్థాలు, ఔషధ, రసాయన పరిశ్రమల వ్యర్థాలతో విషతుల్యం గా మారిన మూసీ నీరు ప్రజలకు అనారోగ్యాలను పంచుతోం ది. ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం మూసీ శుద్ధీకరణ, సుందరీక రణకు నడుం కట్టడంతో మూసీ పరీవాహక ప్రాంతాల వాసుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. మూసీ ఆక్రమణల తొలగింపు వివాదాస్పదం కావడం, ప్రతిపక్షాలు ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ నిర్వాసితుల పక్షాన ఆందోళనలకు దిగుతుండడంతో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచేందుకు జిల్లా రైతాంగం సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వం ఎస్టీపీలతో మురికి నీటిని శుద్ధి చేసి, గోదావరి జలాలతో నింపి, రైతులకు మంచినీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతోందని అధికార కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి పరివాహక ప్రాంత ప్రజలను కాలుష్యం నుంచి విముక్తి కలిగించాలని ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే, ప్రతిపక్షాలు కుట్రలు పన్ని అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్ష నాయకులు రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టించి మూసి ప్రక్షాళన అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టేందుకు రైతాంగాన్ని సమీకరిస్తున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికే అధ్వానంగా తయారైన మూసీ నదిని.. ఇకనైనా శుద్ధీకరించి కాపాడుకోకుంటే మూసీ పరీవాహక ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతారన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## గజలక్ష్మీ అలంకారం శ్రీ లక్ష్మీ తయారు అమ్మవారు.



**భద్రాచలం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**భద్రాచలం లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు . 3వ రోజైన నేడు గజలక్ష్మి అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

### నెంబర్ ప్లేట్ లేని 40 ఆటోలకు జరిమాణా

### ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్.

**భద్రాచలం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారు. పట్టణంలోని గత రెండు రోజులుగా నెంబరు ప్లేటు లేని అటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 40 ఆటోలను గుర్తించి, ఆదివారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు జరనామా విధించడం జరిగింది.అనంతరం ఆటోలకు నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఆటో డ్రైవర్లు వాహనాలకు ప్లేట్ నెంబర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వీర్యంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టువదలని విక్రమార్కుడు నిజాయితీకి నిలువెత్తు రూపం స్నేహశీలి.



**భద్రాచలం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**నేడు ఒక ఉన్నత స్థానంలో ఉన్న మన భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ గారి జీవిత ప్రయాణం విద్యార్థులకు, యువతకు ఆదర్శం. నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న ఎస్సై మధు ప్రసాద్ గారికి, భద్రాచలం పట్టణ ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు .

## మిషన్ భగీరథ కార్మికులు ఈరోజు నుంచి సమ్మె చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు వారికి మద్దతు తెలిపారు .



**భుర్గంపాడు అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**కానీ అధికారులు కార్మికులకి నాలుగు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబం ఏమి తిని బతకాలి కార్మికులు ఏడు మండలాలకి నీళ్లు వదలక పోతే పినపాక నియోజకవర్గం ప్రజలందరూ మంచినీళ్లకు తల్లడుగుతారు ఒక పూట అన్నం లేకపోయినా పర్వాలేదు గానీ మంచినీళ్లు లేకపోతే ఈరోజుల్లో ప్రాణాలు పోయే పరిస్థితి కూడా ఉంది దసరా పండుగ బతుకమ్మ పండుగ వచ్చింది మంచినీళ్లు లేకపోతే అమ్మగారి ఇల్లకి కూతుళ్లు అల్లుళ్లు పిల్లలు వస్తారు.తాగేనీరు అందించకపోతే ఈ పండుగ సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి కనపడుతుంది అందుకు వెంటనే పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు జోక్యం చేసుకొని మిషన్ భగీరథ కార్మికులకు దసరా సందర్భంగా నాలుగు నెలలు వేతనాల్ని ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్లక్ష్యం వల్ల కార్మికులకి వేతనాలు ఇవ్వకపోవడం వల్ల వారి యొక్క కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉంటుంది నెల నెల వచ్చేసరికి ఇంటిలోసరుకులు ఇంటిలో లేకపోతే పిల్లలకి సరైన పోషణ ఆహారం అందించకపోతే అనారోగ్యానికి గురి అయ్యే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం అధికారులే బాధ్యత పంపించాలని మిషన్ భగీరథ కార్మికులని ఎట్టి సేకరి చేపిచ్చే స్థితిలో ప్రభుత్వం చూస్తుందని అన్నారు.వెంటనే వారి సమస్యని పరిష్కారం చేసి ఏడు మండలాలకి మంచినీరు అందించే విధంగా ఎమ్మెల్యే గారు శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాం.

## రుణమాఫీ కాలేదని సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో ఆగిన రైతు గుండె

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. ఆ పార్టీ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అలవి కాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా గెలిచాక రైతులకు ఇచ్చిన హామీలు మరిచి మొండి చెయ్యి చూపించింది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తమ బ్రతుకులు బాగుపడుతాయని నమ్మిన అన్నదాతలకు చివరకు ఉరితాళ్లే దిక్కవుతున్నాయి. రుణమాఫీ కాక, వ్యవసాయం సాగక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా రుణమాఫీ కాలేదని రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్నగర్లో ఓ రైతు గుండె ఆగింది. వివరాల్లోకి వెళ్తే.. మహబూ బ్నగర్ జిల్లా నవాబ్ పేట మండలం ఊరంచుతాండ గ్రామానికి చెందిన సోమ్లా(59) అనే రైతు 2023 డిసెంబర్ 9 కంటే ముందు బ్యాంకులో రుణం తీసుకున్నారు. ఆ రుణం కాస్త వడ్డీతో రూ.87,300 అయింది. అర్హత ఉన్నా రుణమాఫీ కాకపోవడంతో నిత్యం అదే ఆలోచించేవాడని, ఈక్రమంలో గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోమ్లా మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఒక కుటుంబం.. 20 గిన్నిస్ రికార్డులు

**పటాన్చెరు రూరల్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రి శ్రీవాస్తవ, తండ్రి అనిల్ శ్రీవాస్తవలు మూడు (18, 19, 20వ) గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి కుటుంబసభ్యులతో శివాలి జోహ్రి శ్రీవాస్తవ చరిత్ర సృష్టించారు. 3,100 ఒరిగామి నెమళ్లు, 1,100 ఒరిగామి చొక్కాలు, 3,200 ఒరిగామి పందుల బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పినట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంతకు ముందు శివాలి కుటుంబం చేతితో తయారుచేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఒరిగామి వేల్స్ పెంగ్విన్లు, సిట్రస్ పండ్లు, మాపుల్ ఆకులు, కుక్కలు, రాక్షస బల్లులు.. మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 17 గిన్నిస్ ప్రపంచ రికార్డులను పొందింది. ఇవేకాక 15 అసిస్ట్ వరల్డ్ రికార్డ్, పది యూనిక్ వరల్డ్ రికార్డులను శివాలి కుటుంబం కలిగి ఉందని వివరించారు. మొత్తం 20 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు ఉపకుల పతి ప్రొఫెసర్ డీఎస్.